# సీఎం సహాయ నిధి పేదలకు వరం : ఎమ్మెల్యే ఇంటూరి

- ప్రజల కష్టాలలో ప్రభుత్వం అండగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ
- సీఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
- 58 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**కందుకూరు : ప్రజలకి చేరువ**

సీఎం సహాయ నిధి పేదలకు వరం అని పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు..కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు దరఖాస్తు చేసుకున్న 58 మంది లబ్ధిదారులకు 41.22 లక్ష రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు ఎవరైనా వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని చికిత్సలను చేయించుకున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారని, ఇప్పటికే కందుకూరు నియోజకవర్గంలో సుమారు 6 కోట్ల రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ మాకు ఆపదలో ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి మరియు యువ నాయకులు మంత్రివర్యులు నారా లోకేష్ కి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, పిడికిటి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ కార్యక్రమం

- రచ్చబండ కార్యక్రమంలో కోటి సంతకాల సేకరణ





**కందుకూరు : ప్రజలకి చేరువ**

పట్టణంలోని 20వ వార్డులో రచ్చబండ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాలతో.

కందుకూరు పట్టణం లోని 20 వ వార్డు లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఆ వార్డు లోని ప్రజలకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే కలిగే నష్టాలను గురించి వివరిస్తూ, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వారి నుంచి సంతకాలు సేకరించారు. అనంతరం 20 వ వార్డ్ అధ్యక్షులుగా కానగుల ప్రసాద్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ,రాష్ట్ర బూత్ కమిటీ సభ్యులు గణేశం గంగిరెడ్డి,జిల్లా ఇంటలెక్చువల్ విభాగం అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, జిల్లా మున్సిపల్ సెక్రెటరీ నగళ్ల నారయ్య, తల్లపనేని గోపి,షేక్ రహీం, జిల్లెళ్ళమూడి కోటేశ్వరరావు, రావూరి శీను, శ్రీరామ కుమారస్వామి, షేక్ సుల్తాన్,మల్లిబోయిన శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో రైతులకు భరోసా...రాళ్లపాడు జలాశయాన్ని పూర్తి స్థాయిలో వినియోగిస్తాం ... ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

- రాళ్లపాడు రిజర్వాయర్ నిండు జలకళతో ...రైతుల్లో ఆనందం
- నిర్వీర్యమైన నీటిపారుదల శాఖకు జీవం పోసిన కూటమి ప్రభుత్వం
- రాళ్లపాడుకు 1.5 టీఎంసీ నీటి కేటాయింపులు...చివరి ఆయకట్టుకూ నీరందించే హామీ
- సొంత నిధులతో కల్వర్టుల నిర్మాణం ... రాకపోకలకు సౌకర్యం
- వరి నార్లు పోసుకునేందుకు రైతులు సిద్ధం కావాలి ఎమ్మెల్యే పిలుపు
- అన్నదాత సుఖీభవలో 98 శాతం మంది రైతుల అకౌంట్లలో నిధుల జమ

**కందుకూరు, అక్టోబర్ 23:- ప్రజలకి చేరువ**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 16 నెలల కాలంలో రాళ్లపాడు రిజర్వాయర్ నిండు జలకళతో కనిపిస్తుండటంపై కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. రైతు కుటుంబంలో పుట్టిన రైతు బిడ్డగా, రైతుల సంతోషం తన సంతోషమని పేర్కొన్నారు. లింగసముద్రం మండలం రాళ్లపాడు ప్రాజెక్టును గురువారం ఆయన రైతులతో కలిసి సందర్శించి నీటి లభ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నీటిపారుదల శాఖ నిర్వీర్యమైపోయింది. నిధులు లేక సాగునీరు దూరమైన రైతులకు ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వములో కాలువల మరమ్మతులు, రోడ్ల పునరుద్ధరణకు నిధులు మంజూరు చేశారని చెప్పారు. రాళ్లపాడు రిజర్వాయర్‌కు 1.5 టీఎంసీ నీరు కేటాయింపులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి తాను విజ్ఞప్తి చేసిన తరువాత వెంటనే స్పందించి, పనులు పూర్తి చేయించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం చివరి ఆయకట్టుకు కూడా నీరందిస్తామని హామీ



ఇచ్చారు. జీరవారిపాలెం వద్ద తలెత్తిన సమస్యను తన సొంత నిధులతో కల్వర్టు నిర్మించి పరిష్కరించినట్లు తెలిపారు. వరి సీజన్‌కు రైతులు వెంటనే నార్లు పోసుకోవాలని, రాళ్లపాడు ఆయకట్టు కింద ఉన్న రైతులు సాగు కార్యక్రమాలు ప్రారంభించవచ్చని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మేనిఫెస్టోలో తెలిపిన విధంగా అన్నదాత సుఖీభవ పథకం కింద 98 శాతం మంది రైతుల అకౌంట్లలో నిధులు జమ చేసిన కూటమి ప్రభుత్వం రైతుల పట్ల నిబద్ధతను చూపుతోందని అన్నారు. రాళ్లపాడు రిజర్వాయర్ కమిటీ అధ్యక్షులు, సభ్యులు గ్రామాల్లో రైతులను ప్రోత్సహించి వరి నార్లు వేయించడంలో భాగస్వామ్యం కావాలని కోరారు. వర్షాల కారణంగా ప్రాజెక్టు దిగువ ప్రాంతంలోని గ్రామాల వారు ఎప్పటికప్పుడు ప్రాజెక్ట్ లో కి వస్తున్న నీటి వివరాలు తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని ఎవరు మన్నేరు పరివాహక ప్రాంతాలకు వెళ్ళరాదని, వాగులను బ్రిడ్జిలను దాటే ప్రయత్నాలు చేయవద్దని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, రాళ్లపాడు ప్రాజెక్ట్ ఆయకట్టు సంఘం అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు, కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నెట్ సెంటర్ ఆపరేటర్లకు అవగాహన కల్పించిన పోలీసులు





**కనిగిరి : ప్రజలకు చేరువ**

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, కనిగిరి డిఎస్పీ పి సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆధ్వర్యంలో కనిగిరి సర్కిల్ ఆఫీస్ కార్యాలయ ఆవరణలో కనిగిరి సీఐ షేక్ ఖాజావలి, కనిగిరి ఎస్సై టి శ్రీరాం కనిగిరి టౌన్ లో వివిధ నెట్ సెంటర్లు మరియు ఆధార్ కార్డుతో డబ్బులు ఇచ్చే డబ్బులు ఇచ్చే సెంటర్లు యొక్క ఆపరేటర్ల కు ఆధార్ కార్డు ద్వారా డబ్బులు ఇచ్చే క్రమంలో జరుగుతున్నటువంటి ఆన్లైన్ మోసాలు , తంబ్ మిషన్ వేలిముద్రలు సేకరించి వివిధ నేరాలకు పాల్పడు సంఘటనల గురించి సదరు నెట్ సెంటర్ ఆపరేటర్లకు అవగాహన కల్పించి ,వారు తప్పకుండా బ్యాంకు వారి గైడ్ లైన్స్ ను పాటించి ఆ ప్రకారంగానే సేవలు అందించాలని వారికి తెలియజేయడమైనది

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే ఇంటూరి

- రాళ్లపాడు రిజర్వాయర్ నిండు జలకళతో ...రైతుల్లో ఆనందం
- రాళ్లపాడుకు 1.5 టీఎంసీ నీటి కేటాయింపులు... చివరి ఆయకట్టుకూ నీరందించే హామీ
- సొంత నిధులతో కల్వర్టుల నిర్మాణం ... రాకపోకలకు సౌకర్యం

**కందుకూరు : ప్రజలకి చేరువ**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 16 నెలల కాలంలో రాళ్లపాడు రిజర్వాయర్ నిండు జలకళతో కనిపిస్తుండటంపై కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. రైతు కుటుంబంలో పుట్టిన రైతు బిడ్డగా, రైతుల సంతోషం తన సంతోషమని పేర్కొన్నారు. లింగసముద్రం మండలం రాళ్లపాడు ప్రాజెక్టును గురువారం ఆయన రైతులతో కలిసి సందర్శించి నీటి లభ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నీటిపారుదల శాఖ నిర్వీర్యమైపోయింది. నిధులు లేక సాగునీరు దూరమైన రైతులకు ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వములో కాలువల మరమ్మతులు, రోడ్ల పునరుద్ధరణకు నిధులు మంజూరు చేశారని చెప్పారు. రాళ్లపాడు రిజర్వాయర్‌కు 1.5 టీఎంసీ నీరు కేటాయింపులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి తాను విజ్ఞప్తి చేసిన తరువాత వెంటనే స్పందించి, పనులు పూర్తి చేయించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం చివరి ఆయకట్టుకు కూడా నీరందిస్తామని హామీ ఇచ్చారు. జీరవారిపాలెం వద్ద తలెత్తిన సమస్యను తన సొంత నిధులతో కల్వర్టు నిర్మించి పరిష్కరించినట్లు తెలిపారు. వరి సీజన్‌కు రైతులు వెంటనే నార్లు పోసుకోవాలని, రాళ్లపాడు ఆయకట్టు కింద ఉన్న రైతులు సాగు కార్యక్రమాలు ప్రారంభించవచ్చని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మేనిఫెస్టోలో తెలిపిన విధంగా అన్నదాత సుఖీభవ పథకం కింద 98 శాతం మంది రైతుల అకౌంట్లలో నిధులు జమ చేసిన కూటమి ప్రభుత్వం రైతుల పట్ల నిబద్ధతను చూపుతోందని అన్నారు.



రాళ్లపాడు రిజర్వాయర్ కమిటీ అధ్యక్షులు, సభ్యులు గ్రామాల్లో రైతులను ప్రోత్సహించి వరి నార్లు వేయించడంలో భాగస్వామ్యం కావాలని కోరారు. వర్షాల కారణంగా ప్రాజెక్టు దిగువ ప్రాంతంలోని గ్రామాల వారు ఎప్పటికప్పుడు ప్రాజెక్ట్ లో కి వస్తున్న నీటి వివరాలు తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని ఎవరు మన్నేరు పరివాహక ప్రాంతాలకు వెళ్ళరాదని, వాగులను బ్రిడ్జిలను దాటే ప్రయత్నాలు చేయవద్దని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

# చీమకుర్తిలో 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' అమలు, ఎమ్మార్పీ ఉల్లంఘనలపై నిఘా



**చీమకుర్తి :( ప్రజలకి చేరువ ప్రతినిధి )**

చీమకుర్తి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 17 మద్యం షాపులు మరియు ఒక బార్ యందు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ స్టిక్కర్స్ ను మద్యం షాపుల ముందు అంటించడం జరిగింది వాటిని మద్యం వినియోగదారులు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ లొ స్కాన్ చేసి వారు కొనుగోలు చేసిన మద్యం సీసా ప్రభుత్వ వారిచే గుర్తింపు పొందిన మద్యం సీసా అవునో కాదో అని తెలుసుకోవచ్చు. ఆ సమయంలో మద్యం షాపుల వద్ద ఉన్న వినియోగదారులకు ఏపీ ఎక్సైజ్ సురక్ష అప్ మద్యం సీసాలు ఎలా స్కాన్ చేసుకోవాలో అవగాహన కల్పించడమైనది. అదే విధంగా సదరు మద్యం దుకాణాల నందు ఎంఆర్పి ధరలు విక్రయిస్తున్నారో లేదో తనిఖీ చేయడమైనది ఆ సమయంలో ఎటువంటి ఎమ్మార్పీ ఉల్లంఘన జరగడం లేదని గుర్తించడమైనది. అదే విధంగా మద్యం షాపులు యజమానిలకు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ నందు స్కాన్ చేసి మాత్రమే అమ్మకాలు జరుపవలెను సూచనలు జారీచేయడమైనది.